**26-09-2023** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయడము అనేది జ్ఞానములోని ఒక బిందువు, ఈ ఒక్క బిందువు ద్వారానే ముక్తి-జీవన్ముక్తులు ప్రాప్తించగలవు"

ప్రశ్న:- ఏ పురుషార్థంలో స్వయం మరియు ఇతరుల యొక్క ఉన్నతి ఇమిడి ఉంది?

జవాబు:- 1. స్మృతిలో ఉండేందుకు పురుషార్థము చేయండి, ఇందులోనే స్వయం మరియు ఇతరుల ఉన్నతి ఇమిడి ఉంది. పిల్లలైన మీరు ఎప్పుడైతే స్మృతిలో కూర్చుంటారో, అప్పుడు ఇతరులకు శాంతి దానాన్ని ఇస్తారు. 2. పరస్పరంలో దేహాభిమానానికి సంబంధించిన దైహికమైన విషయాలను వదిలి ఆత్మిక విషయాలను మాట్లాడుతూ ఉన్నట్లయితే ఉన్నతి జరుగుతూ ఉంటుంది. మీరు తండ్రిని ప్రత్యక్షం చేయాలి. ఎంతగా ప్రత్యక్షం చేస్తారో, అందరికీ సుఖ-శాంతుల మార్గాన్ని తెలియజేస్తారో, అంతగా మీకు బహుమానం లభిస్తుంది.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓం శాంతి. ఈ విధంగా భక్తి మార్గంలో పాడుతూ వచ్చారు, మహిమ చేస్తూ వచ్చారు. ఈ మహిమ పరమపిత పరమాత్మది. ఏ విధంగా భక్తి మార్గంలో అనేక రకాల గాయనము ఉంటుందో, ఉత్సవాలు జరుపుతారో, అలా ఇది కూడా గాయనమే. ఏ మనుష్యులకు, సాధు-సన్యాసులు మొదలైనవారికి గాయనము జరగదు. వారు జ్ఞాన సాగరుడు, ఒక్క బిందువు లభించినా మేము ఇక్కడి నుండి వెళ్ళిపోతాము అని గానం చేస్తారు. ఎక్కడికి వెళ్తారు? ముక్తి లేక జీవన్ముక్తిధామంలోకి. వారికి మహిమ జరుగుతూ ఉంటుంది కానీ వారి మహిమ గురించి తెలియదు. మీకు తెలుసు కానీ నంబరువారు పురుషార్థానుసారంగా. ఇద్దరు తండ్రుల రహస్యాన్ని కూడా అర్థం చేయించడం జరిగింది - ఒకరు లౌకిక తండ్రి, వారు గుర్తుకొస్తే దానిని దేహాభిమానము అని అంటారు. ఆత్మకు దేహాన్ని ఇచ్చే తండ్రి గుర్తుకొస్తారు. ఆత్మ తన ఆత్మిక తండ్రిని మర్చిపోతుంది. ఇదే పొరపాటు. నిజానికి ఎవ్వరూ మర్చిపోలేదు కానీ ఆత్మయే పరమాత్మ అని అనేస్తారు, ఇదే పొరపాటు. నేను జీవాత్మను, నా ఆత్మను విసిగించకండి అని కూడా అంటారు. విసుగు చెందేది ఆత్మయే కదా. ఆత్మకు గర్భ జైలులో శిక్షలు లభించినప్పుడు, అక్కడ శరీరానికి దుఃఖం అనుభవమవుతుంది. సాక్షాత్కారము కూడా స్థూల రూపంలోనే చేయిస్తారు, అప్పుడు - మాకు దుఃఖం లభిస్తోంది అని ఆత్మ ఫీల్ అవుతుంది. మొట్టమొదట - నేను ఆత్మను అని అభ్యాసము చేయండి అని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. దేహాభిమానులుగా అవ్వడం వలన - వీరు చిన్నాన్నా, మామయ్య అని సంబంధాలు గుర్తుకొస్తాయి. శరీరమే లేకపోతే ఏ సంబంధము లేదు. ఇది ఆత్మ జ్ఞానము. ఎవరినైనా మహాన్ పరమాత్మ అని అంటారా. ఎవరైనా మరణిస్తే వారి ఆత్మను పిలవడం జరుగుతుంది, అంతేకానీ వారి పరమాత్మను పిలవడం జరుగదు. ఎట్టి పరిస్థితిలోనూ వారిని పరమాత్మ అని అనడం జరుగదు. అంతేకాక పరమాత్మ జనన-మరణాలలోకి రారు. పరమాత్మ జనన-మరణ రహితుడు. ఆత్మ అయితే పునర్జన్మలు తీసుకుంటూ ఉంటుంది. మొట్టమొదట ఉండేది దేవీ-దేవతల ఆత్మలు అని కూడా అర్థం చేసుకున్నారు, 84 జన్మలు కూడా భారత్ లోనే గాయనం చేయడం జరుగుతుంది. జ్ఞాన సాగరుడు సమ్ముఖంగా కూర్చున్నారని ఇప్పుడు పిల్లలకు తెలుసు. పతిత-పావనుడినే జ్ఞాన సాగరుడు అని అంటారు. తండ్రినే జ్ఞానేశ్వరుడు అని అంటారు. ఈశ్వరునిలో సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము ఉంది. ఈశ్వరుడే సృష్టిని రచిస్తారు, కావుననే వారికి రచన యొక్క జ్ఞానము ఉంది. రచయిత అని అన్నప్పుడు తప్పకుండా వారు రచించిన సృష్టి ఉంటుంది కదా, అందుకే వారిని అలా అంటారు కదా. రచయితను తండ్రి అని అనడం జరుగుతుంది. సోదరీ-సోదరులను రచయిత అని అనరు. రచయిత అని ఎల్లప్పుడూ తండ్రినే అంటారు. తమ సమ్ముఖంలో తండ్రి కూర్చున్నారని పిల్లలకు తెలుసు. ఎవరైనా విదేశాలలో కూర్చొని ఉన్నా, వారు మేము తండ్రి నుండి దూరంగా ఉన్నాము అని అంటారు కానీ వారిని స్మృతి అయితే చేస్తారు కదా. మీరు కూడా స్మృతి చేయాలి, కానీ లౌకిక సంబంధాలను చూసి పారలౌకిక తండ్రిని మర్చిపోతారు, అందుకే బాబా అంటారు - లేస్తూ-కూర్చుంటూ తండ్రిని స్మృతి చేసే అభ్యాసము చేయండి. నేను ఆత్మను, ఈ శరీరము ద్వారా నడుస్తాను. ఆత్మ జ్ఞానము అయితే మీకు ఉంది. ఆత్మలు మరియు పరమాత్మ ఎంతోకాలం వేరుగా ఉన్నారని మీకు తెలుసు. పరమాత్మలు మరియు పరమాత్మ ఎంతోకాలం వేరుగా ఉన్నారు... అని అనరు. ఆత్మ మరియు పరమాత్మ అని అంటారు.

ఇప్పుడు తండ్రి పిల్లల సమ్ముఖంలో కూర్చున్నారు. మీరు ఇచ్చే ఒక్క బిందువుపైనా చాలు అని అంటారు. పరమపిత పరమాత్మ ఆత్మలైన మన తండ్రి. అంతే, దీనినే జ్ఞానం అని అంటారు. ఆత్మలైన మీ అందరికీ నేను తండ్రిని, నన్నే జ్ఞాన సాగరుడు, పతిత-పావనుడు అంటారు - ఈ విధముగా చెప్పే ధైర్యము ఇంకెవ్వరికీ ఉండదు. ఈ విధంగా చెప్పడం ఇంకెవ్వరికీ రాదు. నేను మీ తండ్రిని అని తండ్రియే అంటారు. తప్పకుండా ఇప్పుడు మహాభారీ యుద్ధము కూడా ఎదురుగా ఉంది, యాదవులు, కౌరవులు, పాండవులు కూడా ఉన్నారు. ఇదంతా అర్థం చేయించడం పైనే ఆధారపడి ఉంది. ఎప్పటివరకైతే టీచర్ అర్థం చేయించరో, అప్పటివరకు చిత్రాన్ని చూసి అర్థం చేసుకోవడం ఎవరికైనా కష్టం. ఇది ఇండియా, ఇది లండన్ అని స్కూల్లో కూడా టీచర్ అర్థం చేయిస్తారు కదా. అర్థం చేయించకుండా బుద్ధిలోకి రావు. ఒకవేళ మ్యాప్ పై పేర్లు చదివినా కానీ కేవలం పేర్లు మాత్రమే చెప్పగలరు, అంతేకానీ అది ఎక్కడ ఉంది, ఎవరు రాజ్యం చేస్తున్నారు, ఏమీ అర్థం చేసుకోలేకపోతారు. ఇక్కడ కూడా ప్రతి విషయము అర్థం చేసుకోవాల్సినది. ఈ రోజుల్లోనైతే మొదట ఆర్భాటం కావాలి, ఆ ఆర్భాటం చూసే వస్తారు. ఇప్పుడు అక్కడ అర్థం చేయించేవారు చాలా బాగుండాలి. వీరు జగదాంబ అని, వీరు సర్వుల మనోకామనలను పూర్తి చేసేవారు అని పిల్లలే అర్థం చేయిస్తారు. వృక్షము కింద కామధేనువు కూర్చున్నట్లుగా చూపిస్తారు. కావున ఆమెను కలుసుకునేందుకు కూడా వస్తారు. జగత్పిత ఉన్నప్పుడు తప్పకుండా జగన్మాత కూడా ఉంటారు, జగదాంబ అని వీరినే అంటారు ఎందుకంటే కలశాన్ని మాతలకు ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా జగదాంబ మహిమ చేయబడ్డారు, ఆ తర్వాత వారి సైన్యము కూడా ఉంది.

పిల్లలైన మీరు ఎగ్జిబిషన్ పెట్టినప్పుడు అందులో అర్థం చేయించేందుకు చాలా మంచి-మంచి పిల్లలు కావాలి. తండ్రి పరిచయాన్ని ఇవ్వడమే ముఖ్యమైన విషయము అని బాబా అర్థం చేయించారు. మొట్టమొదట ఇద్దరు తండ్రులు ఉన్నారు అని అర్థం చేయించండి. ఒకరేమో, మీ లౌకిక తండ్రి, ఇంకొకరు పారలౌకిక తండ్రి. లౌకిక తండ్రి నుండైతే జన్మ-జన్మాంతరాలు హద్దు వారసత్వాన్ని తీసుకుంటూ వచ్చారు, ఇప్పుడు అనంతమైన వారసత్వాన్ని తీసుకోండి. ఎంతో గతించిపోయింది, కొద్దిగా మాత్రమే మిగిలి ఉంది... వికర్మల భారము శిరస్సుపై ఎంతగానో ఉంది. యోగము ద్వారానే వికర్మలు వినాశనమవ్వగలవు. ఇది అంత సులభమైన విషయమేమీ కాదు. ప్రస్తుతం ఇంకా ఏదో ఒక లెక్కాచారము మిగిలే ఉంది, కావుననే అనుభవించాల్సి వస్తుంది కదా. ఎంతగా కష్టపడాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యంగా వస్తే ఎన్ని వికర్మలను వినాశనం చేసుకోగలరు. ఇది ఎంతో కష్టతరము కదా. ఎవ్వరూ తర్వాత ఫిర్యాదు చేయకుండా మీరు దండోరా వేయించండి. మేము దండోరా వేయించేవారము, వార్తాపత్రికలలో వేయించేవారము అని మీరు చెప్పగలుగుతారు. ఎంత వీలైతే అంత ఆహ్వానము అందరికీ లభించాలి. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకునే పురుషార్థం చేయండి. ఆహ్వాన పత్రాలను అత్యధికంగా పంచిపెట్టండి. అన్నింటికన్నా ఎక్కువ సేవ ఢిల్లీలో జరగగలదు. ఢిల్లీ మొత్తం భారత్ అంతటికీ సింహాసనము, అక్కడ అన్ని వార్తాపత్రికల ఏజెంట్లు ఉంటారు. వార్తాపత్రికల ద్వారా కూడా సూచనను ఇవ్వాలి. లౌకిక తండ్రి నుండైతే జన్మ-జన్మాంతరాలుగా వారసత్వాన్ని తీసుకుంటూ వచ్చారు, ఇప్పుడు ఇక పారలౌకిక తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి. ఏ వైకుంఠాన్ని అయితే తలచుకుంటారో దాని వారసత్వాన్ని మీరు వచ్చి తండ్రి నుండి తీసుకోండి. శివబాబా జన్మస్థానము భారత్ అని అన్ని వార్తాపత్రికలలోనూ వేస్తూ వెళ్ళండి. అందరినీ ఉద్ధరించేవారు ఒక్క తండ్రియే. కావున అన్నింటికన్నా పెద్ద తీర్థ స్థానము పతిత-పావనుడైన పరమపిత పరమాత్మదే అయినట్లు కదా, కానీ ఇది ఎవ్వరికీ తెలియదు. క్రైస్టు, ఇబ్రహీమ్, బుద్ధుడు మొదలైనవారందరూ పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ ఇప్పుడు అంతిమ జన్మలో ఉన్నారు. క్రైస్టు ఇక్కడే ఏదో జన్మలో ఉన్నారని స్వయంగా క్రిస్టియన్లు కూడా అంటారు. క్రిస్టియన్లు కూడా వృక్షాన్ని నమ్ముతారు. లేకపోతే ఇంతమంది ఆత్మలు ఎక్కడి నుండి వస్తారు. తప్పకుండా సెక్షన్లు ఉంటాయి, అక్కడి నుండే వస్తారు. చరిత్ర మళ్ళీ తప్పకుండా రిపీట్ అవుతుంది. ఈ వృక్షము చాలా బాగుటుంది, కానీ దీని పట్ల విలువ అనేది పిల్లలలో నంబరువారుగా ఉంది. పిల్లలు ఇతరులకు అర్థం చేయించేందుకు ప్రదర్శనీ మొదలైనవి చేస్తారు. ఇందులో ఏ కళను ప్రదర్శించేది లేదు. ఆర్ట్ గ్యాలరీలోనైతే వ్యర్థమైన చిత్రాలను పెడతారు. అది కళ అని భావిస్తారు. దేవతల యొక్క సన్నని నడుము మొదలైనవాటికి సంబంధించి రకరకాల చిత్రాలను తయారుచేస్తారు. అక్కడ దేవతలకు సహజ సౌందర్యము ఉంటుంది. ఈ సమయంలోనైతే పంచ తత్వాలు కూడా తమోప్రధానంగా ఉన్నాయి. సత్యయుగములో పంచ తత్వాలు కూడా సతోప్రధానముగా ఉంటాయి. తెల్లని శ్రీకృష్ణుడు మరియు నల్లని శ్రీకృష్ణుడు అని మహిమ చేయబడతారు. అక్కడ శరీరానికి మరమ్మతులు జరగవు. ఇక్కడ చూడండి, ఎంతగా మరమ్మతులు చేయాల్సి వస్తుంది. అక్కడైతే వృద్ధులైపోయినా కానీ పళ్ళు మొదలైనవన్నీ పూర్తిగా ఉంటాయి. పళ్ళు ఊడిపోతే రూపం దెబ్బ తింటుంది కదా. అక్కడైతే పూర్తిగా ఫస్ట్ క్లాస్ గా, 16 కళల సంపూర్ణులుగా ఉంటారు. చేతులు లేనివారు, కాళ్ళు లేనివారు ఉండరు. ఇక్కడైతే చేతులు లేనివారు, కాళ్ళు లేనివారు ఎలా జన్మ తీసుకుంటారో చూడండి. మీరు అటువంటి పరిస్తాన్ కు

అధిపతులుగా అవుతున్నారు. ఆ ఒక్క యాత్రికుడే వచ్చి పరిస్తాన్ లోకి తీసుకువెళ్తారు. యాత్రికులైన మీరు ఇక్కడ పాత్రను అభినయిస్తూ-అభినయిస్తూ పతితులుగా అయిపోతారు, ఆత్మ నల్లగా అయిపోతుంది. తండ్రి అయితే సదా సుందరంగా ఉంటారు, వారిలో ఎప్పుడూ మాలిన్యము చేరుకోదు. నేనైతే సత్యమైన బంగారమును, అందుకే నన్ను పిలుస్తారు. బాబా రండి, మమ్మల్ని కూడా మీ సమానంగా తయారుచేయండి అని, సదా పావనుడినే పిలుస్తారు. మీరు సదా పావనులుగా అవ్వరు. ఇకపోతే సతోప్రధానతలోకైతే అందరూ వస్తారు, కానీ వారిలో కూడా నంబరువారుగా ఉన్నారు. నాటకంలో పాత్రధారులు రకరకాలుగా ఉంటారు కదా. కొందరు హీరో-హీరోయిన్లుగా ఉంటే వారికి ధనము కూడా ఎక్కువగా లభిస్తుంది. ఇప్పుడైతే ప్రభుత్వం అందరి ధనాన్నీ పట్టుకుంటూ ఉంటుంది. కొందరిది మట్టిలో కలిసిపోతుంది, కొందరిది రాజులు తింటారు కానీ ఎవరైతే తమ ధనాన్ని నాథుడి పేరు మీద ఖర్చు చేస్తారో వారిదే సఫలమవుతుంది... ఎందుకంటే నాథుడు స్వర్గ స్థాపన చేసేందుకు వచ్చి ఉన్నారు. ఎవరైతే తండ్రికి సహాయకులుగా అవుతారో, వారిదే సురక్షితంగా ఉంటుంది. మీకైతే అక్కడ లెక్కలేనంత ఆస్తి ఉంటుంది. బంగారము, వజ్ర-వైఢూర్యాలు మొదలైనవి ఎంత ఉంటాయి! కానీ మీకు వాటి విషయంలో ఎటువంటి చింత ఉండదు. మిమ్మల్ని ఎవరైనా దోచుకుంటారా. వజ్రాలు-బంగారము మొదలైనవాటి గనులన్నీ మీకు కొత్త-కొత్తవి లభిస్తాయి. వజ్రాలు అనేవి రాళ్ళ వలె పడి ఉంటాయి. అవన్నీ మీకు లభించేది ఉంది. ఏ విధంగా ఇటుకలతో మహళ్ళు తయారవుతాయో, అలా అక్కడ బంగారముతో మహళ్ళను తయారుచేస్తూ ఉంటారు. ధనవంతులైన ప్రజలు కూడా బంగారముతో మహళ్ళను తయారుచేస్తారు. ఎవరైతే పూర్తి దానీలుగా అవుతారో, వారు కూడా బంగారముతో తయారుచేస్తారు. బాబా అన్ని విషయాలను తెలియజేస్తూ ఉంటారు. అలాగని మీరు ఆకలితో చనిపోండి అని కూడా బాబా అనరు. పిల్లలు మొదలైనవారిని కూడా సంభాళించాలి. రచయిత బాధ్యత సంభాళించటము, దుఃఖితులుగా చేయకూడదు, ఆకలితో చంపకూడదు, దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. మనుష్యులు ఎంత దుఃఖితులుగా ఉన్నారు, కరువు వచ్చినప్పుడు చాలా దుఃఖితులుగా అవుతారని మీకు తెలుసు. ఆర్తనాదాలు చేస్తారు. ఆ తర్వాత జయజయ ధ్వనులు వినిపిస్తాయి. ఆత్మలందరికీ సుఖము లభిస్తుంది. బాబా దుఃఖహర్త, సుఖకర్త. సుఖము అనేది రెండు రకాలు, ఒకటి శాంతిధామంలో ఉండటము, ఇంకొకటి సుఖధామంలో ఉండటము. సుఖధామంలో పవిత్రత, సుఖము, శాంతి అన్నీ ఉంటాయి. తండ్రి అంటారు, నేను కల్ప-కల్పమూ వస్తాను. ఎప్పుడైతే మనుష్యులు చాలా దుఃఖితులుగా అవుతారో అప్పుడే నా పాత్ర ఉంటుంది, అందుకే నా పేరే దుఃఖహర్త, సుఖకర్త, సర్వుల శాంతిదాత, సుఖదాత.

మనం బాబాతో కలిసి అందరికీ శాంతి దానాన్ని ఇస్తామని మీకు తెలుసు. ఎంతగా స్మృతిలో ఉంటారో, అంతగా ఇతరులకు దానాన్ని ఇస్తూ ఉంటారు. అలాగే సుఖము కొరకు జ్ఞానాన్ని ఇస్తారు. కావున పిల్లలు మాత, పితలను ప్రఖ్యాతము చేయాలి. ఎంతగా షో చేస్తారో, సుఖ-శాంతుల మార్గాన్ని అనేకులకు తెలియజేస్తారో, అంతగా బహుమానము లభిస్తుంది. బాబా మీకు కొత్త ప్రపంచపు కొత్త-కొత్త విషయాలను ఎన్ని వినిపిస్తారు. పాత ప్రపంచము మరియు కొత్త ప్రపంచము, రెండింటి సాక్షాత్కారము చేయిస్తారు. మీకు ఇంకా ఎక్కువగా సాక్షాత్కారము చేయిస్తారు కానీ ఎవరైతే బాబాకు పక్కా సత్యమైన పిల్లలుగా ఉంటారో వారికే చేయిస్తారు. సత్యమైన హృదయముపై బాబా సంతుష్టులవుతారు. మీరు ఎన్నో చూస్తారు, ఏ విధంగా ప్రారంభములో చూపించారో, అలా మళ్ళీ అంతిమంలో చూపిస్తారు. మీకు ఎన్ని ప్రోగ్రాములు వస్తూ ఉండేవి, సాక్షాత్కారాలు చేయించేవారు. ఎంత అలంకరణ చేసేవారు, కిరీటాలు మొదలైనవి ధరింపజేసేవారు, మళ్ళీ భిన్న-భిన్న రకాలుగా వాటిని చూపిస్తారు. వేటగాడికి వేట, వేటకు మృత్యువు... ఆ సమయంలో పార్టీషన్ లో కూడా మృత్యువులానే ఉంది కదా. మీకు ఏ చింత ఉండేది కాదు. మీరు జీవిస్తూ మరణించినట్లుగా అయిపోయారు. బాబా అంటారు - పిల్లలూ, నేను ఆత్మను అని పూర్తి కృషి చేయండి, పురుషార్థము చేయండి. పరస్పరం ఒకరితో ఒకరు కూడా ఆత్మిక విషయాలను మాట్లాడుకుంటూ ఉండండి. దైహికమైన దేహాభిమాన యుక్తమైన మాటలను సమాప్తం చేయండి. ఎవరైతే ఆశ్చర్యం కలిగేలా పారిపోతారో, వారు ఇవన్నీ చూడరు. గతాన్ని కూడా మీరే చూసారు మరియు కొత్తది ఏదైతే ఉంటుందో, దానిని కూడా మీరే చూస్తారు, కష్టపడండి. మధురాతి-మధురమైన పిల్లలను తండ్రి ఎంతగానో ప్రేమిస్తారు. ప్రియమైన పిల్లలకు ఎంతో ప్రేమ లభిస్తుంది. ఎవరైతే బాగా సేవ చేస్తారో, వారికి ప్రేమ కూడా లభిస్తుంది, పదవి కూడా లభిస్తుంది. ఆత్మలైన మనకు నిరాకార పరమపిత పరమాత్మ శిక్షణను ఇస్తున్నారని, స్వర్గానికి వారసులుగా తయారుచేస్తున్నారని మర్చిపోకండి. దైవీ గుణవంతులుగా అవ్వాలి. ఇంతకుముందైతే అందరిలోనూ అసురీ గుణాలు ఉండేవి. ఇప్పుడు బాబా సమ్ముఖముగా కూర్చున్నారు, ఎవరి ద్వారానైతే వారసత్వం లభిస్తుందో వారిపై ప్రేమ ఉంటుంది, అంతేకానీ మధ్యవర్తిపై కాదు. మధ్యవర్తి మధ్యలో ఉంటారు. ఈ వ్యాపారము మీకు వారి ద్వారా లభిస్తుంది. కావున ఆ తండ్రినే స్మృతి చేయండి. దేహాభిమానాన్ని విడిచిపెడుతూ వెళ్ళండి. నాకైతే ఒక్క బాబాయే, ఇంకే దేహధారీ గుర్తుకు రాకూడదు. బాబా ఈ పాత బూటులోకి

వచ్చారు. నేను దీనిని అప్పుగా తీసుకున్నాను. కల్పపూర్వము కూడా ఈ మాటలు చెప్పి ఉంటారు. ఇప్పుడు కూడా చెప్తూ ఉన్నారు. ఇంతకుముందు కూడా మీకు ఇదే రోజును ఈ విషయాన్ని అర్థం చేయించాను, మళ్ళీ అర్థం చేయిస్తున్నాను. ఎంత మంచి విశాలబుద్ధి కావాలి. లక్ష్మీ-నారాయణులు నంబరు వన్ అయ్యారు, తప్పకుండా మంచి ప్రారబ్ధాన్ని తయారుచేసుకుని ఉంటారు. ఇది గాడ్ ఫాదర్లీ ముక్తి దళము, మొత్తం ప్రపంచమంతటికీ ముక్తి-జీవన్ముక్తుల పరిష్కారాన్ని ఇస్తుంది. సర్వుల సద్గతిదాత రాముడు. మొత్తం ప్రపంచమంతా గతి లోకి వెళ్ళవలసిందే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రితో కలిసి మొత్తం విశ్వమంతటికీ శాంతి దానాన్ని ఇవ్వాలి. తండ్రి సమానముగా దుఃఖహర్త, సుఖకర్తగా అవ్వాలి.

2. ఒక్క తండ్రిపై పూర్తి ప్రేమను ఉంచాలి. పరస్పరం దేహాభిమాన యుక్తమైన మాటలను మాట్లాడుకోకూడదు. ఆత్మిక విషయాలనే మాట్లాడుకోవాలి.

వరదానము:- ధైర్యముతో కూడిన సంకల్పము ద్వారా మాయను ధైర్యహీనముగా చేసే ధైర్యవాన్ ఆత్మా భవ

ఏ పిల్లలైతే ఒకే బలము, ఒకే విశ్వాసముపై ఉంటారో, మేము విజయులుగా అవ్వాల్సిందేనని ధైర్యముతో కూడిన సంకల్పము చేస్తారో, అటువంటివారికి 'ధైర్యమునుంచే పిల్లలకు తండ్రి సహాయము లభిస్తుంది' అన్నది సదా అనుభవము అవుతుంది. ధైర్యము ద్వారా సహాయానికి పాత్రులుగా అవుతారు. ధైర్యముతో కూడిన సంకల్పము ముందు మాయ ధైర్యహీనంగా అవుతుంది. అవుతుందో లేదో తెలియదు, నేను చెయ్యగలనో లేదో అని ఎవరైనా బలహీన సంకల్పాలను చేస్తే, ఇటువంటి సంకల్పాలే మాయను ఆహ్వానిస్తాయి, అందుకే సదా ఉల్లాస-ఉత్సాహాలతో సంపన్నమైన ధైర్యముతో కూడిన సంకల్పాలను చేయండి, అప్పుడు ధైర్యవాన్ ఆత్మ అని అంటారు.

స్లోగన్:- నిర్మానచిత్తముగా ఉండడము అనే సింహాసనముపై కూర్చుని, బాధ్యత అనే కిరీటాన్ని ధారణ చేయటమే శ్రేష్ఠత.